# "రాగికాని"

"మరామ"

★

ఆముదంకోసం ఇచ్చిన రాగికాని నడివీధిలో పారవేసుకొని వెదకడం ప్రారంభించాడు. ప్రాణానికి తెలియని బాధ అనుభవిస్తున్నాడు...

కన్నీళ్లు కారిపోతున్నాయి...

కన్నులు ఎఱ్ఱనైయ్యాయి...

ఎంతసేపు వెదికినా తన దృష్టిమేరలో మాత్రంలేదు. కాని ఆ రాగికాని ఎక్కడైనా తళుక్కుమనగూడదూ? హృదయంలో గుంజాటన,...నిరాశ,విచారం... దీనత్వం.

రామూ చాలాసేపు వెదికాడు. పారవేసుకొన్న కానీమాత్రం తన దృష్టికి గోచరమవ్వడం లేదు. హృదయం నిరాశతో బరువెక్కింది. కళ్ళు నీళ్ళతో నిండిపోయి చూపునుకూడా మందంచేశాయి...

పోయిన రాగికాని...అమ్మ కోపం... ఇంట్లో జ్యోతి శూన్యత...కలకలం...... ఎలుకల బాధ ... పిల్లల పోట్లాట...... హృదయం బాధ జెందుతూనేవుంది. ఇంటికి పోతే అమ్మ చంపుతుంది...కాని కానీ దొరికేవఱకు అక్కడ్నుంచి కదలగూడదనుకున్నాడు.

...జీవితంలో ఆ రాగికాని యేమార్గదర్శిని మధుపానికి మకరంద మెలాగో పేదవానికి ఆ రాగికాని అంతే. జీవితంలో ఆ రాగికానియే వారికి ఆనందం,...ఆశ,... జ్యోతి...

ఆరాగికానిమహాత్మ్యం ఆపేదవానికే...

ఎన్నటికైనా ఎప్పటికైనా కష్టించి పని చేసి సముపార్జించి, ఖర్చుపెట్టినవానికే దాని విలువ...కాని అన్యాయంగా, అక్రమంగా దోపిళ్లుచేసి సముపార్జించిన ధనం, అసలు నిజంగా ధనంలేదు. మట్టితో సమానం...

కేవలం రాముని దృష్టిలో ఆ రాగికానియే గొప్ప. రాగికానీ కోసం కన్నీళ్లు కార్చటం... హృదయాన్ని నిరాశగా చేసుకోవడం... అసంతృప్తిని జెందడం... చేతులార, వృధాగా పారవేసుకున్నట్టుంటుంది. కష్టపడి సంపాదించి పారవేసుకోవడం మనస్సు "చివుక్కు" మంటుంది. హృదయాల్లో తుపాను చెలరేగుతుంది. ఆ ఒక్క రాగికానీ కోసం పేద హృదయాలు పరితపిస్తాయి...

ఇచ్చిన కానీతో ఆముదం తీస్కురాకపోతే ఇంటిలో దీపశూన్యం. పేద కుటుంబంలో కలకలం బయలుదేరుతుంది. జరిగితీరుతుంది. ఇంట్లో చెల్లాయలు చీకట్లో పండుకోలేక బాధపడుతూ తెల్లవారులూ బాధపడుతుంటారు. ఏడ్చి ఏడ్చి అలిసి సొమ్మసిల్లి పడిపోతారు. వారి వంక చూస్తే అందఱికి మళ్లీ దుఃఖమొస్తుంది...మరింత బాధ...

ఈ కానీ దొరుకకపోతే తిప్పలన్నీ భగవంతునికే తెలియాలి. పోనీ, ఏ ధర్మాత్ముణ్ణన్నా అడుగుదామంటే అందరూ కసిరి కొట్టేవాళ్లే...ఎలాగో మరింటికిపోవడం... ఒట్టిచేతుల్తోపోతే అమ్మకొట్టుంది...నాన్న కేకలువేస్తాడు. పోనీ ఆ కానీకోసం ఇంకొకరిని అడిగితే కసరికొట్టారు. ఎలాగో తెలియకుండా వుంది. హృదయం కలవరజెందుతూంది....

మళ్ళీ ధైర్యంచేసి వెదకడం ప్రారంభించాడు రామూ మళ్లీ వెదికితే ఏమైనా దొరుకుతుందేమో యని.... ...

వెతికి వెతికి కాళ్ళు నొప్పులు పుట్టున్నాయి. అలాగే ఆ యిసుకలో చతికిలపడ్డాడు.

......ఆ త్రోవనే జమీందారుగారు వస్తున్నారు సాయంకాలం షికారుకు ... దారిలో రామూ వుండటం చూచి కేకలు వేసి అంతకూ వినిపించుకోకపోతే మెడ పట్టుకొని అవతలకు తోసారు. జమీందారుగారినిచూస్తే కానీఅడగాలనే బుద్ధిపుట్టింది.

వెంటనే గుఱ్ఱపుబగ్గి దగ్గఱకు పోయి చేతులు చాచి "బాబు ఒక్క కానీ" ఇమ్మని ప్రార్థించాడు జాలిచూపుల్తో. ఆజాలి చూపులు జమీందారు హృదయాన్ని ఏమాత్రం కరిగించలేక పోయాయి. సేవకులువచ్చి బయటకుగెంటారు. కాని జమీందారుని చూస్తే ఆశ పుట్టుతోంది. కాని సేవకులు అడ్డగిస్తున్నారు. చివఱకు జమీందారు ఒక్క విషపు నవ్వు నవ్వాడు. కానీ ఇస్తాడేమో యని దగ్గఱకు రాబోయాడు.

...జమీందారు బండిని పోనివ్వమని ఆజ్ఞ ఇచ్చాడు. జమీందారుని చూస్తే రాముకు కోపం వచ్చింది. కోపంవస్తే ఏంజేయగలడు పాపం! పేదవాని కోపం పెదవికి చేటు అనుకున్నాడు. తన దీనత్వాన్ని చూచికూడా ఒక విషపునవ్వు నవ్వి తనను నిరాశుణ్ణిచేసి తన దారిని తాను పోవడం అతి హేయంగా తోచింది. వారి జీవితాల్లో విలువలేదని గ్రహించాడు. వారి జీవితాల్లో ఆశ, ఆనందం అనేది లేదని గ్రహించాడు రామూ.

మళ్లీమామూలుగా వెదకడం ప్రారంభించాడు రామూ. ఎంతసేపు వెదికినా రామూ కళ్ళకు ధగ ధగ మెఱుపు అనేది కూడా కనుపించటం లేదు.

నిరాశతో ఇసుకలో కూలబడ్డాడు. జరిగిన సంగతుల్ని, రాబోయ్యే విషమ పరిస్థితుల్ని తలుచుకొంటూ...


కథాంజలి

విడిప్రతి 0-3-0

సంవత్సర చందా 3-4-0

(ప్రత్యేక సంచికలతోసహా)

ఆ దారినే సేట్‌జీ వస్తున్నాడు తన గుమాస్తాల్తో. పెద్ద బొజ్జ... చేతిలో కర్ర ......నెత్తిమీద టోపీ..., చేతికి బంగారు మురుగులు...అన్ని అలంకారాల్తోను రిక్షా మీద పోతున్నాడు. డబ్బు పెట్టెను దగ్గఱుంచుకొని. రామూ ఆశకు అవకాశం గల్గింది. సేట్‌జీ దగ్గరకు వెళ్ళి ''ఒక్క కానీ ఇయ్యి బాబూ, నీకెంతన్నా పుణ్యముంటుంది'' అన్నాడు.

ఆయ్! నీ క్కానీ...నీక్కానియే... వేలెడున్నావో లేదో నీక్కానీ కావాలేం? పో! పో!'' అంటూ డబ్బు పెట్టెను అప్యాయంగా గుండెల కదుముకొంటూ, కసిరికొట్టి సాగిపోయాడు.

రామూకు ఏడ్పు వచ్చింది.

...ఒకవైపున భయం...

మరియొక వైపున విచారం...ఆవరించి అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వెదికి వెదికి వేసారి చీకటిపడేసరికి నిరాశుడై నెమ్మదిగా ఇంటికి త్రోవపట్టాడు రాబోయే విషమ పరిస్థితుల్ని తలుచుకొంటూ.

—

రష్యాలో కళాచిత్రాలను, విద్యా చిత్రాలను సినిమా థియేటర్లలో తలుపులు మూయనక్కర లేకుండా పట్టపగలే చూడదగు విధానాన్ని కనిపెట్టారు.

